ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వికారాబాద్ - మేడ్చల్
జిల్లాల వార్తలు
5
బుధవారం 12 మార్చి 2025

ఉష్ణోగ్రత: గరిష్ఠం 37.4 కనిష్ఠం 17.1

రంజాన్ వేళలు
ఇఫ్తార్-బుధవారం
సాయంత్రం - 6.31
సహర్-గురువారం
ఉదయం - 5.04


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

వైకల్య గుర్తింపునకు ప్రత్యేక కార్డులు

యూడీఐడీ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి ›› కలెక్టర్ ప్రతీక్‌జైన్

వికారాబాద్, మార్చి11(ఆంధ్రజ్యోతి): వైకల్య గుర్తింపు కార్డు కోసం యూడీఐడీ పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సదరం క్యాంపులు, వైకల్య ప్రత్యేక గుర్తింపు కార్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సదరం ధ్రువీకరణ పత్రాల కోసం యూడీఐడీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా దివ్యాంగులకు అవగాహన కల్పించాలన్నారు. గతంలోలా సదరం ధృవీకరణ పత్రం కోసం మీ-సేవ, వీఎల్ఈ కేంద్రాలను ఆశ్రయించకుండా మొబైల్ ఫోన్ లోనే యూడీఐడీ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్, స్లాట్లు చేసుకోవచ్చని సూచించారు. క్యాంపుల వివరాలు కూడా ఫోన్‌కు మెస్సేజ్ ద్వారా తెలుస్తుందని చెప్పారు. 21 రకాల వైకల్యం కలిగిన వారు యూడీఐడీ కార్డును పొందవచ్చన్నారు. సదరం కార్డును కూడా పోస్టల్ ద్వారా అభ్యర్థులకు చేరవేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సదరం క్యాంపు నిర్వహించే సందర్భాల్లో దివ్యాంగులు అసౌకర్యం కలగకుండా ర్యాంపు, తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌలిక సుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, డీసీహెచ్ఎస్ ప్రదీప్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సుపరింటెండెంట్ వినోద్, డివైఎం నర్సిములు, ఏవైఎం కమలాకర్, అధికారులు పాల్గొన్నారు.


గణిత పరీక్షకు 309 మంది గైర్హాజరు

వికారాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన ఇంటర్ ఫస్టియర్ మ్యాథ్స్, బాటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలకు 309 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఈ పరీక్షలకు 9,041 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 8,732 మంది హాజరయ్యారు. జనరల్ విభాగంలో 7,407 మందికి 7,200 మంది హాజరవగా, 207 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 1,634 మందికి 1,532 మంది హాజరు కాగా, 102 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనప్పటి నుంచి మంగళవారం వరకు జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదు.

అధ్యక్షా..!

నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

నేటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలపై జిల్లా ప్రజలు గంపెడాశలు పెట్టుకున్నారు. జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులు తమ గళం విప్పేందుకు సన్నద్ధమవుతున్నారు. తమ నియోజకవర్గాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. జిల్లాలోని నలుగురు ఎమ్మెల్యేలు అధికార పార్టీ వారే కావడం, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వికారాబాద్ జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్న నేపథ్యంలో కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుపైన ప్రభుత్వం ప్రకటన చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.



- అభివృద్ధి నిధులపై గంపెడాశలు
- సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేల కసరత్తు
- జిల్లాకు పెద్దపీట వేసేలా ప్రకటనలు ఉండేనా?
- రేవంత్‌రెడ్డి, ప్రసాద్‌కుమార్‌లపైనే ఆశ
- అన్ని నియోజకవర్గాలపై దృష్టి సారించాలంటున్న జిల్లావాసులు

వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి/పరిగి/తాండూరు, మార్చి11(ఆంధ్రజ్యోతి): అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాకు పెద్దపీట వేసేలా ప్రకటనలు ఉంటాయా? అని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు ఏ సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. కొడంగల్, వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గాల్లోనూ కొత్త పరిశ్రమల ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. కొడంగల్‌తో పాటు అన్ని నియోజకవర్గాల్లోనూ అభివృద్ధిపై దృష్టి సారించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యాటక, ఉపాధి రంగాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి జిల్లాకు అధిక నిధుల కేటాయింపు జరిగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రాజెక్టులను పునరుద్ధరిస్తేనే..

ప్రాజెక్టులకు, చెరువులకు సరైన మరమ్మతులు లేక, కాల్వలు శిథిలావస్థకు చేరాయి. ఫలితంగా ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా ఆయకట్టుకు అందని పరిస్థితి. పదేళ్లుగా చిన్న, మధ్య తరహా ప్రాజెక్టుల మరమ్మతులకు నిధులు కేటాయింపులు జరగలేదు. వైఎస్ఆర్ హయాంలో ప్రాణహిత - చేవెళ్ల, కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు రూపకల్పన చేసినా ఆ రెండు పథకాలు మధ్యలోనే

మిగతా 8వ పేజీలో...


అనంతగిరి కొండలు
చెట్లతో నిండిన పంట కాల్వ
షట్టర్ లేని కాలువ
జవహర్‌నగర్ డంప్‌యార్డ్
సర్పన్‌పల్లి ప్రాజెక్టు

మేడ్చల్‌లో ఎక్కడి సమస్యలక్కడే

మేడ్చల్ నుంచి హేమాహేమీలుగెలుపొందినా ఇక్కడ అభివృద్ధి మాత్రం ముందుకు సాగడం లేదు. రాష్ట్రం మారినా.. పాలకులు మారుతున్నా నియోజకవర్గ ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇప్పటికీ ఇక్కడ ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా లేదు. ఏళ్లుగా విద్యార్థులు రోడ్డెక్కి పోరాటాలు చేస్తున్నా ఫలితం లేదు. శామీర్‌పేట బస్టాండ్‌ను ఎవరూ పట్టించుకోకపోవడంతో రోజురోజుకు కనుమరుగవుతోంది. 2011లో రూ.98 లక్షలు వెచ్చించి నిర్మించిన మేడ్చల్ రైతు బజార్ 13 ఏళ్లుగా ప్రారంభానికి నోచుకోవడం లేదు.

లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌పై మాట్లాడుతా



బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఉమ్మడి జిల్లాకు తీరని అన్యాయం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తోంది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా పరిగి-లక్ష్మీదేవిపల్లి వద్ద రిజర్వాయర్ నిర్మాణంపై అసెంబ్లీలో మాట్లాడతా. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాకు నీటిని సాధించి తీరుతాం. పాలమూరు ఎత్తిపోతల పథకమే కాకుండా చేవెళ్ల ప్రాణహిత ద్వారా కూడా జిల్లాకు సాగునీరు తీసుకువస్తాం.

-డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే పరిగి


ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న అధికారులు

నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే చర్యలు

›› జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి

బొంరాస్‌పేట్, మార్చి11(ఆంధ్రజ్యోతి): రైతులకు నకిలీ ఎరువులు, విత్తనాలు విక్రయించి మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్‌రెడ్డి హెచ్చరించారు. మంగళవారం ఆయన బొంరాస్‌పేట్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. శాస్త్రవేత్త దామోదరరాజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన కార్యక్రమంలో వరి పొలాల్లో నీటి ఎద్దడిని తట్టుకోవడంలో మెలకువలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పంటల సాగులో రైతులకు సలహాలు, సూచనలు చేశారు. ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో వరి పొలాలు నీటి ఎద్దడికి గురి కాకుండా కాపాడుకోవాలని సూచించారు. అదే విధంగా బొంరాస్‌పేట్ మండలంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు నాణ్యమైన ఎరువులతో పాటు రశీదులు అందించాలని దుకాణాదారులకు సూచించారు. కార్యక్రమంలో కొడంగల్ ఏడీఏ శంకర్‌రాథోడ్, మండల వ్యవసాయ అధికారిణి తులసి, ఏఈవోలు సుమతి, శైలజ, వసీమ్, జగదీశ్, పవన్ తదితరులు ఉన్నారు.

లక్ష్యాన్ని మించి రుణాలు!

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు శిక్షణ

- లక్ష్యం రూ.287.9కోట్లు.. మంజూరు 357.91 కోట్లు
- ప్రభుత్వం నిర్దేశించిన యూనిట్లు 2,313
- ఉత్సాహంగా ముందుకు వస్తున్న మహిళలు

మేడ్చల్ ప్రతినిధి, మార్చి11(ఆంధ్రజ్యోతి): ఇందిరా మహిళా శక్తి పథకం అమలు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో లక్ష్యాన్ని దాటింది. జిల్లాలో ఎస్‌హెచ్‌జీలకు వివిధ రంగాల్లో అవగాహన, శిక్షణ అందించి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేయిస్తున్నారు. ఇప్పటి వరకు లక్ష్యాన్ని మించి రూ.357.91 కోట్ల రుణాలు ఇప్పించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి మించి జిల్లాలో ఇందిరా మహిళా శక్తి పథకం అమలు అవుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,313 యూనిట్ల ఏర్పాటుకు రూ.287.9 కోట్లు మంజూరు చేసింది.

యూనిట్ల లక్ష్యానికి చేరువలో..

స్వయం సహాయక సంఘాలకు వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు గ్రామీణాభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ)కు 2,313 స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేసింది. ఈ మేరకు లక్ష్యాన్ని నిర్దేశించింది. కాగా, అధికారులు ఇప్పటి వరకు లక్ష్యాన్ని మించి రూ.357.91 కోట్ల రుణాలు ఇప్పించారు. యూనిట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంది. ప్రభుత్వం 2,313 యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యాన్ని నిర్దేశించగా 1,949 యూనిట్ల గ్రౌండింగ్ పూర్తి చేసి రుణాలు ఇప్పించారు. ఈ నెలాఖరు వరకు అవకాశం ఉండటంతో

మిగతా 8వ పేజీలో...


మొబైల్ ఫిష్ వాహన పత్రాలు అందుకుంటున్న మహిళా సంఘం సభ్యురాలు

ఉత్సాహంగా ముందుకు..



ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి యూనిట్ల ఏర్పాటులో చేరువలో ఉన్నాం. త్వరలోనే లక్ష్యాన్ని చేరుకునేలా ముందుకు సాగుతున్నాం. మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం శ్రమిస్తున్నాం. మహిళలు కూడా ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు.

-సాంబశివరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి


నిరసన వ్యక్తం చేస్తున్న దివ్యాంగులు

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

పరిగి, మార్చి11(ఆంధ్రజ్యోతి): అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం పరిగి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలో లేనప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క కొత్త పింఛన్ కూడా ఇవ్వలేదన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామని అధికారంలోకి వచ్చి మాట తప్పారని మండిపడ్డారు. పింఛన్ పెంచి ఇవ్వకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పరిగి ఇన్‌చార్జి లక్ష్మయ్య, సంఘం నాయకులు నారాయణ, చుక్కయ్య, వెంకటేశ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు 14.. టీచర్లు ఇద్దరు
- హాజరు కేవలం ఐదుగురే
- ప్రభుత్వ స్కూళ్లపై తగ్గుతున్న ఆసక్తి
- పడిపోతున్న విద్యార్థుల సంఖ్య


7

›› ముగిసిన శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

వైభవంగా కల్యాణోత్సవం

పరిగి,మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పరిగి పట్టణంలో మూడు రోజులుగా జరుగుతున్న శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. మూడు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మంగళవారం ఉదయం వేదపారాయణం, స్వామివారికి అభిషేకాలు, మహాపూర్ణాహుతి, మధ్యాహ్నం లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. స్వామివారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు హాజరయ్యారు. పట్టణంలో ఆటపాటలు, భజనల మధ్య స్వామివారిని పల్లకీ సేవ నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు కూర్చొని జరిపించారు. ఉత్సవాల్లో వికారాబాద్ ఆర్డీవో ఎం.వాసుచంద్ర, ఆలయ కమిటీ చైర్మన్ సిద్దాంతి పార్థసారతి, పురోహితులు రేపల్లి రాజుశర్మ, ఏఎంసీ చైర్మన్ పరుశరాంరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు లాల్‌కృష్ణ, ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కల్యాణోత్సవంలో ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి దంపతులు

• మండే ఎండ.. చెట్టు నీడే అండ

రోజు రోజుకూ ఎండలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఉదయం 8 గంటల నుంచే తీవ్రత పెరుగుతోంది. పనుల నిమిత్తం, ప్రయాణం కొనసాగించేందుకు గ్రామాల నుంచి కొడంగల్‌కు వచ్చిన ప్రయాణికులు ఎండ వేడికి తట్టుకోలేక బస్టాండ్ ఆవరణలో ఉన్న చెట్టు నీడన చేరడం, మరికొందరు ద్విచక్ర వాహనాలను సైతం ఆ నీడనే ఉంచడాన్ని మంగళవారం ఆంధ్రజ్యోతి క్లిక్ మనిపించింది.

-కొడంగల్ రూరల్, మార్చి11(ఆంధ్రజ్యోతి)



ఎన్‌ఎఫ్‌సీ నగర్ మూడిళ్లలో చోరీ


బీరువాలోని వస్తువులను చిందరవందర చేసిన దుండగులు

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): తాళం వేసిన ఇళ్లను దొంగలు టార్గెట్ చేస్తూ చోరీలకు ఎగబడుతున్నారు. ఘట్‌కేసర్ మండల పరిధి ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో దొంగలు చోరీలు పాల్పడుతున్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్ లక్ష్మీనగర్‌లోని నందూరి పద్మావతి ఇంటి గ్రౌండ్‌ఫ్లోర్‌లో మంగళవారం తెల్లవారుజామున దొంగలు తాళం పగులగొట్టి బీరువాలోని వస్తువులను చిందరవందర చేశారు. శబ్దం వినిపించగానే పై ఫ్లోర్‌లో ఉన్న పద్మావతి లైట్లు వేసింది. దీంతో దొంగలు పారిపోయారు. అలాగే ఎన్‌ఎఫ్‌సీనగర్ లక్ష్మీనగర్‌లో ఉంటున్న గుండు గిరి ఇంటితాళం వేసి సోమవారం బంధువుల పెళ్లికి వెళ్లారు. మంగళవారం ఉదయం వచ్చే సరికి ఇంట్లో దొంగతనం చేశారు. బీరువాలో ఉంచిన 3తులాల వెండి అభరణాలు ఎత్తుకపోయారు. అలాగే ఎన్‌ఎఫ్‌సీ నగర్ సి-2లో ఉంటున్న రైల్వే ఉద్యోగి విజయభాస్కర్‌రెడ్డి కుటుంబీకులు నెల్లురులోని బంధువుల ఇంటికి వెళ్లారు. విజయభాస్కర్‌రెడ్డి రాత్రి నైట్ డ్యూటీకి వెళ్లాడు. మంగళవారం ఉదయం వచ్చే సరికి బీరువాలోని రెండు తులాల బంగారు, 2తులాల వెండి అభరణాలు ఎత్తుకెళ్లారు. బాధితుల పిర్యాదు మేరకు పోలీసులు చేరుకొని పరశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అడవి పందుల బెడదను నివారించాలి


ధ్వంసమైన టమాట చేను

మంచాల, మార్చి11(ఆంధ్రజ్యోతి): మండల పరిధి ఆరుట్లలోని మొద్దు జగన్‌మోహన్‌రెడ్డికి చెందిన పొలంలో అడవి పందులు సోమవారం రాత్రి టమాట తోట, ఇతర పంటచేలను ధ్వంసం చేశాయి. పాడైన పంటచేలను మండల వ్యవసాయాధికారి కృష్ణ మోహన్, ఏఈవో లింగస్వామి, కంబాలపల్లి భాస్కర్, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, వినోద్‌కుమార్, శ్రీనివాస్, భాస్కర్, రవీందర్ పరిశీలించారు. వారితో బాధిత రైతు మాట్లాడుతూ.. రాత్రి వేళల్లో సమీపంలోని అటవీప్రాంతం నుంచి అడవిపందులు గుంపులుగా వచ్చి తోటలను పాడుచేస్తున్నాయని వాపోయారు. ప్రభుత్వం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రభు త్వం సబ్సిడీపై పరికరాలు మంజూరు చేయాలని కోరారు.

కేజీరెడ్డి కళాశాలలో ముగిసిన హ్యాక్‌స్టార్మ్-2025

మొయినాబాద్ రూరల్, మార్చి11(ఆంధ్రజ్యోతి): పరిశోధనలు, అభ్యసనంతో విద్యార్థులు ముందుకు సాగాలని కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డి అన్నారు. కేజీరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజులుగా జరుగుతున్న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(సీఎస్సీ)-ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్(ఏఐ,ఎంఎల్) విభాగం హ్యాక్‌స్టార్మ్-2025 కార్యక్రమం మంగళవారం ముగిసింది. మొత్తం 28 బృందాలు హ్యాకథాన్‌లో పాల్గొన్నాయి. ప్రొఫెసర్ రాంబాబు, ఆదర్శ్‌కొండ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టులో ఇండియా క్రికెట్ టీం

ఫీల్డింగ్ కోచ్‌కు ఘనస్వాగతం


దిలీప్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న అభిమానులు

శంషాబాద్ రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఐసీసీ చాంపియన్స్ ట్రోఫి గెల్చుకున్న భారత క్రికెట్ జట్టు మంగళవారం వారివారి స్వస్థలాలకు వెళ్లారు. అయితే ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌కుమార్ దుబాయ్ నుంచి నేరుగా శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విమానాశ్రయంలో క్రికెట్ అభిమానులు కట్ట వెంకటేష్‌గౌడ్, విక్రమ్‌గౌడ్, నర్సింహా ముదిరాజ్, ప్రభాకర్, వెంకటేష్‌యాదవ్, సాయి ముదిరాజ్, ఉమేష్‌యాదవ్ అతనికి శాలువలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోపి గెల్చుకోవడంతో ఫీల్డింగ్ కోచ్ పాత్ర ఎంతో ఉందని అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. భారత క్రికెట్ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన దిలీప్‌కుమార్‌కు ప్రభుత్వం తరుపున ఎవరు వెల్కమ్ చేప్పకపోవడం దురదృష్టకమన్నారు. ఫీల్డింగ్ కోచ్‌గా మన తెలంగాణ బిడ్డా కావడం దేశానికి గర్వ కారణమని కట్ట వెంకటేష్‌గౌడ్ తెలిపారు.

మోడల్ స్కూల్‌లో తాగునీటి కష్టాలు


బొంగ్లూర్ మోడల్ స్కూల్‌ను సందర్శించిన కమిషనర్ బాలకృష్ణ

ఆదిభట్ల, మార్చి 11(ఆంధ్రజ్యోతి): బొంగ్లూర్ మోడల్ స్కూల్‌లో వారం రోజులుగా తాగునీటి సరఫరా నిలిచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మోడల్ స్కూల్‌లో ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు 300 మంది విద్యార్థులున్నారు. హెచ్‌ఎండబ్ల్యూఎస్ నీరు రాక విద్యార్థులు డబ్బులు పోగు చేసుకుని 20లీటర్ల వాటర్‌క్యాన్లు కొంటున్నారు. గతంలో కలెక్టర్ నారాయణరెడ్డి మోడల్ స్కూల్‌ను సందర్శించి వాటర్ సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మోడల్ స్కూల్‌ను కమిషనర్ బాలకృష్ణ సందర్శించారు. సమస్యను రెండు రోజులో పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ స్వరన్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్య పరిష్కారానికి రూ.3లక్షలు మంజూరు

బొంగ్లూర్ మోడల్ స్కూల్‌లో తాగు నీటికి కలెక్టర్ నారాయణరెడ్డి రూ.3లక్షలు మంజూరు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థినులకు వసతులు లేకుండా ఇబ్బందులు పడకూడదన్నారు.తాగునీటి కోసం అధికారులు బోర్ వేయించాలన్నారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో బోరు డ్రిల్లింగ్‌ను బుధవారం సాయంత్రం లోపు పూర్తిచేయాలని ఆదేశించారు.

సర్కార్ నిర్ణయం మార్చుకోకుంటే ఉద్యమం


మాట్లాడుతున్న ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్

కడ్తాల్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని రేవంత్ సర్కార్ ఏకపక్ష, అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో ఏర్పాటు చేస్తున్న అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలను కలుపాలని డిమాండ్ చేశారు. కడ్తాలలో మంగళవారం దశరథ్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి రంగారెడ్డిలో కలిపిన ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలను కలిపి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కడ్తాల మండలంలోని కొన్ని గ్రామాలను కార్పొరేషన్‌లో కలిపి మిగతాగ్రామాలను కలపకోవడం సరికాదన్నారు. సర్కార్ నిర్ణయం మార్చుకోకుంటే ఎంతటి ఉద్యమానికైనా సిద్ధం అన్నారు. అనంతరం మైసిగండి మైసమ్మ ఆలయానికి వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్‌కు దశరథ్, నాయకులు వినతిపత్రం అందజేశారు. సమావేశంలో మాజీ వైస్‌ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ అనురాధపత్యానాయక్, రామకృష్ణ, తులసీరామ్, హరిచంద్, లోకేశ్, నర్సింహాగౌడ్, పంతూనాయక్, రమేశ్, సాయిలు, నర్సింహ, పాండు, రామచంద్రయ్య, మహేశ్, బాబా, శ్రీకాంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆశీస్సులతో అభివృద్ధి చెందాలి


పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శంకర్

కొత్తూర్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): ఆంజనేయస్వామి ఆశీస్సులతో గ్రామం అభివృద్ధి చెందాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. ఇన్ముల్‌నర్వలోని ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన ఉత్సవాలకు మంగళవారం ఎమ్మెల్యే హాజరై నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలను భారీగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కల్గుతుందన్నారు. ఎమ్మెల్యేను దేవాలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ శోభలింగంనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రవికుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహ్మయాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవినాయక్, ప్రేమ్‌నాయక్ పాల్గొన్నారు. కాగా ఉత్సవాల్లో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచులు మిట్టునాయక్, అజయ్‌నాయక్, నాయకులు శ్రీనివాస్, గోపాల్‌నాయక్, శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, శివాచారి, గణేష్, రవి, మహేష్, సాగర్ పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన


విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న జైన్

కొడంగల్ రూరల్, మార్చి11(ఆంధ్రజ్యోతి): కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎఫ్‌ఎల్‌ఎన్ రాష్ట్ర పరిశీలకులు జైన్, డైట్ (డీఎడ్) ఫీల్డ్ పరిశీలకురాలు మమత సందర్శించారు. ఈ సందర్భంగా రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు ఎస్‌సీఈఆర్‌టీ చేపట్టిన అధ్యాయనం ప్రారంభమైనట్లు వారు తెలిపారు. సర్వేలో భాగంగా మంగళవారం పాఠశాలలో గణితం శాస్త్రంలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. జిల్లాలో ఎంపిక చేసిన 50 ప్రభుత్వ పాఠశాలల్లో మూడు రోజుల పాటు ఈ సర్వే కొనసాగనుందని తెలిపారు. కొడంగల్ మండలంలోని హుసేన్‌పూర్, బుల్కాపూర్, గుండ్లకుంట, అంగడిరైచూర్ ఉర్దూ మీడియం, చిట్లపల్లి తండా ప్రాథమిక పాఠశాలలతోపాటు హస్నాబాద్ ప్రాథమికోన్నత పాఠశాల ఉర్దూ మీడియంలో రెండో తరగతి విద్యార్థుల సామర్థ్యాలపై సర్వే కొనసాగుతుందని తెలిపారు. బుధవారం ఆంగ్లంలో విద్యార్థుల సామర్థ్యాలపై పరిశీలనతో సర్వే ముగుస్తుందని తెలిపారు.

గ్రంథాలయ నిర్మాణంలో నాణ్యత పాటించాలి


భవనాన్ని పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవనంలో నాణ్యతను పాటించాలని, నాణ్యత లోపిస్తే చర్యలను తప్పవని కాంట్రాక్టర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగనూరు శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. శామీర్పేట్ మండలంలోని అలియాబాద్ గ్రామంలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవనాన్ని మంగళవారం మేడ్చల్ ఏఎంసీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్‌తో కలిసి పరిశీలించారు. సాధ్యమైనంత తొందరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, రాము, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తుల్జాభవానీ పూజలు

కులకచర్ల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తుపాకుల తండాలో మంగళవారం తుల్జాభవానీ మాత పూజలు నిర్వహించారు. రెండేళ్లకోసారి తండాలో చేసుకునే పెద్ద పండగ ఇది. తుల్జాభవానీ మాతకు మేక పోతులతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. తుల్జభవానీ మాతను గిరిజనులు ఊరేగించి పూజలు నిర్వహించారు.



మహిళా సాధికారతకు చేయూతనివ్వాలి



శంకర్‌పల్లి, మార్చి 11(ఆంధ్రజ్యోతి):మహిళా సాధికారికతకు ప్రభుత్వం మరింత చేయూతనివ్వాలని గ్రాన్యూల్ లిమిటెడ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి ఉమ తెలిపారు. దొంతాన్‌పల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. వ్యాపార ప్రయాణం, ఎదుర్కొన్న సవాళ్లను ఆమె గుర్తు చేసుకున్నారు. యువత జీవితంలోని ప్రతి అవకాశాన్ని వినియోగించుకుని అన్ని రంగాల్లో విజయం సాధించే దిశగా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఇక్ఫాయ్ చైర్ పర్సన్ శోభారాణి యశస్వి, రిజిస్ట్రార్ విజయలక్ష్మి, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎల్‌ఎస్. గణేష్, జాయింట్ వి. మధుసూదన్‌రావు ఉన్నారు.

గ్రూపు-2లో రాఘవేందర్‌కు 26వ ర్యాంకు



కులకచర్ల, మార్చి 11(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రూపు-2 ఫలితాల్లో తిరుమలాపూర్ వాసి బల్ల రాఘవేందర్‌గౌడ్ రాష్ట్రస్థాయిలో 26వ ర్యాంక్ సాధించాడు. రవీందర్‌గౌడ్, విద్యావతిల కుమారుడు రాఘవేందర్ గౌడ్ దోమ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి ఉమ్మడి రంగారెడ్డి ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. ఐఐటీ రాజస్థాన్‌లో చేశారు. ప్రస్తుతం కేరళలో కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నారు. గ్రూపు-2 ర్యాంక్ సాధించారు.



మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డీబీ.శీతల్

తప్పుదారి పడుతున్న యువత

వికారాబాద్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): యువతలో కొందరు తప్పుడు దారుల్లో వెళ్తున్నారని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ డీబీ.శీతల్ పేర్కొన్నారు. మంగళవారం తక్షశీల డిగ్రీ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ. మాదకద్రవ్యాల వినియోగం, దానికి తగిన నష్టం, సమాజానికి కలిపే హానిని గురించి విద్యార్థులకు వివరించారు. యువత మాదకద్రవ్యాల వినియోగం నుండి ఎలా దూరంగా ఉండాలో, అలాగే చట్టాలను అవగాహన చేసుకుని సమాజంలో బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మెలగడం ఎంత అవసరమో వివరించారు. వాహనాలు నడిపే యువకులు చట్టంలోని నిబంధనలు తప్పక పాటించాల్సిన అవసరం ఉందని ర్యాంగింగ్‌పై కూడా చట్టాలు ఉన్నాయని అవి కఠినమైన శిక్షలను అమలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ టి. వెంకటేశ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ బోధన సిబ్బంది పాల్గొన్నారు.



కేసు వివరాలను చూపుతున్న అనంతరెడ్డి

పంచాయతీలను హెచ్ఎండీఏలో కలపొద్దు

శంషాబాద్ రూరల్, మార్చి 10(ఆంధ్రజ్యోతి): శంషాబాద్ మండలం చిన్న గోల్కొండ, పెద్ద గొల్కొండ, హమీదుల్లానగర్, బహదూర్‌గూడ, ఘన్సిమియాగూడ, శంకరపురం పంచాయతీలను హెచ్ఎండీఏలో కలపొద్దని సుప్రీంకోర్టును ఆశ్రయించామని చిన్నగోల్కొండ మాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి భర్త అనంతరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గతంలో ప్రభుత్వం హెచ్ఎండీఏలో విలీనాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించామన్నారు. గ్రామాల అభివృద్ధికి పంచాయతీలను హెచ్ఎండీఏలో కలిపామని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపిందన్నారు. అయితే తాము సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు. సుప్రీంకోర్టు రెండు వారాల గడువు కోరిందన్నారు. జీవో 111తో వెనకబడిన గ్రామాలను హెచ్ఎండీలో కలపడం దృష్టికరమన్నారు. మండల పరిధి ఆరు పంచాయతీల అభిప్రాయం తీసుకోకుండా ప్రభుత్వం ఏకపక్షంగా హెచ్ఎండీలో కలిపిందని, గ్రామాల్లోని పేదలు ప్రజలు ట్యాక్స్‌లు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. హెచ్ఎండీఎలో కలిపితే జీవో 111ను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే ఆయా గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్‌లు లక్షల రుపాయలు పెట్టి అభివృద్ధి పనులు చేసినా బిల్లులు రాలేదన్నారు. 111జీవో కారణంగా రైతులు తమ అవసరాలకు భూమి అమ్ముకునే వీల్లేకుండా పోయిందని అవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఆరు పంచాయతీలనే హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీలో విలీనం కాకుండా పోరాటం చేస్తామని ఆయన అన్నారు.



వెంచర్ గేట్‌ను తొలగిస్తున్న అధికారులు

పొలాల్లోకి పోకుండా వెంచర్‌కు గేట్!

» చర్యలు తీసుకోవాలంటున్న రైతులు

మేడ్చల్ టౌన్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మండలంలోని నూతన్‌కల్ పరిధిలో అనుమతి లేకుండా నిర్మించిన వెంచర్ గేటును అధికారులు మంగళవారం తొలగించారు. నూతన్‌కల్ పరిధి సర్వే నంబర్ 653, 672, 681, 682. 663లలో 150 ఎకరాల్లో ఓ వెంచర్ నిర్వాహకులు ఫామ్ ల్యాండ్ పేరిట ప్రహరీని ఏర్పాటు చేశారు. వెంచర్‌కు ముఖ ద్వారా గేట్‌ను ఏర్పాటు చేశారు. వెంచర్ పరిసరాల్లోని కొందరు రైతులు తమ పొలాల వెళ్లేందుకు దారి లేకుండా చేశారని అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో నూతన్‌కల్ పంచాయతీ కార్యదర్శి వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. వెంచర్ నిర్వాహకులు స్పందించకపోవటంతో మంగళవారం ఎంపీడీవో సునీత, నూతన్కల్, శ్రీరంగవరం, కొనాయిపల్లి కార్యదర్శి పంచాయతీ కార్యదర్శులు ఉమాదేవి, రమణారెడ్డి, ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్లతో వెంచర్ గేటును కూల్చారు. వెంచర్ పరిసరాల్లోని భూములను కొనేందుకు వెంచర్ నిర్వాహకులు కుట్ర పూరితంగానే గేటును ఏర్పాటు చేశారని రైతులు ఆరోపించారు. అనుమతుల్లేకుండా 150ఎకరాలకు పైబడి ఉన్న స్థలంలో ప్రహరీ ఏర్పాటు చేయటంతో వెంచర్ లోపల పొలాలున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్ చేసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



ఎమ్మెల్యే మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మహేందర్‌యాదవ్

కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

» ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన శామీర్‌పేట కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ

మేడ్చల్ ప్రతినిధి, మార్చి 11(ఆంధ్రజ్యోతి): శామీర్‌పేట పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని ఆలయ నూతన కమిటీ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కోరింది. పెద్ద చెరువు కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీని ఇటీవల ఎన్నిక చేశారు. మంగళవారం కట్టమైసమ్మ ఆలయ నూతన కమిటీ చైర్మన్ మహేందర్‌యాదవ్, కమిటీ సభ్యులు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసానికి వెళ్లి కలిశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డిని సన్మానించారు. అలాగే ఆలయ కమిటీ నూతన చైర్మన్ మహేందర్‌యాదవ్‌ను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా కట్టమైసమ్మ ఆలయ అభివృద్ధికి చేయూతనందించాలని ఆలయ కమిటీ ఎమ్మెల్యేను కోరింది. ఎమ్మెల్యే స్పందిస్తూ కట్టమైస్మ ఆలయ అభివృద్ధికి తోడ్పాటునందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఉత్సవమూర్తులకు పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు

చక్రతీర్థంతో లక్ష్మీనరసింహస్వామి

ఉత్సవాల ముగింపు

కేశంపేట, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని భైర్కాన్‌పల్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు చక్రతీర్థంతో ముగిసాయి. గత వారం రోజులుగా లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవాలు గ్రామంలో వైభవంగా కొనసాగాయి. చివరి రోజు మంగళవారం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను మంగళ వాయిద్యాలు, మేలతాళాల మధ్య గ్రామ పురవీదుల గుండా పల్లకి సేవా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి కీర్తిస్తూ భక్తిపాటలు పాడారు. ఊరేగింపుగా దేవాతామూర్తులను బావి దగ్గరకు తీసుకెళ్లి పండితుల మంత్రోచ్చరణల మధ్య గంగస్నానం(చక్రతీర్థం) చేయించి ఉత్సవాలను ముగించారు. కార్యక్రమంలో యాదగిరిచారి, రూప్లానాయక్, గుండెగాళ్ల అంజయ్య, కృష్ణయ్య, ద్రోణాచారి, పిల్లి కుమార్, వెంకటేష్, యాదగిరి, అఖిల్, రాము, రమేష్, జగదీశ్వర చారి, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

లాభదాయకంగా కర్బూజ సాగు



కొడంగల్ రూరల్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): వేసవిలో కర్బూజకు డిమాండ్ ఉండడంతో రెండేళ్లుగా కొడంగల్ మండలం హుస్సేన్‌పూర్‌లో కర్బూజ సాగుచేస్తున్నారు. దేవరకద్ర మండలం చింతకుంటకు చెందిన కేశవులు, శేఖర్ మరో ఇద్దరు హుస్సేన్‌పూర్‌లో ఐదెకరాల్లో తర్బూజ సాగుచేశారు. తర్బూజ పండ్లను సంతలో విక్రయించి లాభాలను పొందుతున్నట్లు తెలిపారు. కర్బూజ సాగుచేస్తే తక్కువ సమయంలో పంట చేతికొస్తుందని వారు తెలిపారు.

పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలి

రంగారెడ్డి అర్బన్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే పీఎం శ్రీ పథకాన్ని, మొబైల్ అంగన్‌వాడీ సెంటర్స్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత డిమాండ్ చేశారు. మంగళవారం డీడబ్ల్యూవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని, వీటి కోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఉపాధ్యక్షురాలు బేబి, సహాయ కార్యదర్శి బాలమణి, తదితరులు ఉన్నారు.



రేగొండి పాఠశాల

విద్యార్థులు 14.. టీచర్లు ఇద్దరు

హాజరు కేవలం ఐదుగురే

» పడిపోతున్న విద్యార్థుల సంఖ్య

» ప్రభుత్వ స్కూళ్లపై తగ్గుతున్న ఆసక్తి



హాజరైన ఐదురుగు విద్యార్థులు

పెద్దేముల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పడిపోతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన సరిగా లేదని తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలకు పంపేందుకు ఆసక్తి చూపడం లేదు. మండలంలోని రేగొండి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూస్తే ఇదే నిజమనిస్తోంది. గతంలో ఇక్కడ 60మంది విద్యార్థులు ఉండేవారు. రాను రాను విద్యార్థుల సంఖ్య పడిపోతోంది. ప్రస్తుతం 14 మంది విద్యార్థులున్నారు. ఒకటో తరగతిలో ఇద్దరు, 2లో ఇద్దరు, 3లో ఇద్దరు, 4లో ఇద్దరు 5వ తరగతిలో ఆర్గురు చొప్పున ఉన్నారు. కాగా మంగళవారం ఐదుగురే హాజరయ్యారు. ఇక్కడ ఇద్దరు టీచర్లు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో ఆసక్తి సన్నగిల్లుతున్నా టీచర్లలో బాధ్యత పెరుగుతున్నట్లు కన్పించడం లేదు. వచ్చామా... వెళ్లామా.. అన్న చందంగా వారి వ్యవహార శైలి ఉంది. ఇద్దరు టీచర్లున్నా తగిన సంఖ్యలో విద్యార్థులు లేకపోవడం ఆలోచింపజేస్తోంది. గ్రామంలో ప్రైమరీ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు పదుల సంఖ్యలో ఉన్నా ఎక్కువ మంది ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్నారు. సర్కారు బడిలో బోధన బాగుండదనే తల్లిదండ్రులు ఖర్చులు భరిస్తూ ప్రైవేట్ స్కూళ్లకు పంపుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన బాగుంటే ప్రైవేట్ పాఠశాలలకు పంపే అవసరం ఉండదు. కొన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఫలితాలు వస్తున్నా చాలాచోట్ల మెరుగైన ఫలితాలు రావడం లేదు. ఇందుకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణం అని తల్లితండ్రులు అంటున్నారు.



మేడిపల్లిలో కోళ్లఫాంను పరిశీలిస్తున్న అధికారి డాక్టర్ రేఖ

కోళ్లు చనిపోతే సమాచారమివ్వాలి

యాచారం, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): యాచారం మండల పరిధిలోని కోళ్లఫాంలలో కోళ్లు చనిపోతే తక్షణమే సమాచారమివ్వాలని పశుసంవర్ధక శాఖ మండల అధికారి డాక్టర్ రేఖ కోళ్ల ఫాంల నిర్వాహకులను కోరారు. మంగళవారం మండలంలోని నందివనపర్తి, యాచారం తదితర గ్రామాల్లో కోళ్ల ఫాంలను తనిఖీ చేశారు. చనిపోయిన కోళ్లను పెద్ద గోతి తీసి పాతిపెట్టాలని సూచించారు. చనిపోయిన కోళ్లను ఆరుబయట పడేయరాదన్నారు. మండలంలో ఏ ఒక్క గ్రామంలో బర్డ్‌ఫ్లూ సోకలేదని పేర్కొన్నారు. కోళ్ల షెడ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రెండు లక్షల లేయర్ కోళ్లతోపాటు 40వేల బాయిలర్ కోళ్లున్నాయని తెలిపారు. కోళ్లు చనిపోతే సమాచారమందించాలని కోరారు.

గిరిజన హక్కుల రక్షణకు కమిషన్ కృషి



హుస్సేన్‌నాయక్‌ను సన్మానిస్తున్న తల్లోజు ఆచారి, బీజేపీ నాయకులు

ఆమనగల్లు, మార్చి11(ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ తెగల హక్కులు, ప్రయోజనాలు, చట్టాల పరిరక్షణకు జాతీయ ఎస్టీ కమిషన్ కృషి చేస్తోందని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ తెలిపారు. ఆమనగల్లులో మంగళవారం ఆయన పర్యటించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న హుస్సేన్‌నాయక్‌కు జాతీయ బీసీ బీజేపీ నాయకుడు తల్లోజు ఆచారి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాంపాల్‌నాయక్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి స్వాగతం పలికారు. ఆచారి నివాసంలో ఆయన గిరిజనులతో సమావేశమయ్యారు. వారి వినతులను స్వీకరించారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పేరుతో భూములను లాక్కునేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని గిరిజనులు చెప్పారు. గిరిజన హక్కుల పరిరక్షణకు కమిషన్ కృషిచేస్తోందని హుస్సేన్ చెప్పారు. గిరిజనుల హక్కులను ఎవరు హరించినా ఫిర్యాదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు చెక్కాల లక్ష్మణ్, రవిరాథోడ్, ఆనంద్, బాలు, నరేందర్, భాస్కర్, జయరామ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అంబలి కేంద్రాన్ని సందర్శించిన హుస్సేన్

కడ్తాల్: కడ్తాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంబలి కేంద్రాన్ని హుస్సేన్ నాయక్ సందర్శించారు. లయన్స్ క్లబ్ సభ్యులు, నాయకులతో కలిసి ప్రజలకు అంబలి పంపిణీచేశారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన లయన్స్‌క్లబ్ సభ్యులను అభినందించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మహేశ్, నాయకులు భగీరథ్, రాందాస్‌నాయక్, శంకర్ నాయక్, రెడ్యా, సాయిలాల్, మన్యనాయక్, వెంకటేశ్ పాల్గొన్నారు.

పథకాలను గిరినులు సద్వినియోగం చేసుకోవాలి

కందుకూరు: గిరిజనులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్, రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు కల్యాణ్‌నాయక్ కోరారు. మైసిగండికి వెళ్తున్న కందుకూరులో బీజేపీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శ్రీశైలం నాయక్, భూంరెడ్డి, రఘునందన్, భాస్కర్, బాలునాయక్, గోపాల్, భాస్కర్, రాజు, భానుప్రకాశ్, కిరణ్, వినోద్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రామాలయంలో హుస్సేన్‌నాయక్ పూజలు

యాచారం: ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని తాను శ్రీరామచంద్రస్వామిని వేడుకున్నానని హుస్సేన్‌నాయక్ తెలిపారు. యాచారంలోని సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన నిలిసేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ కృషిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పు సుకన్యబాషా, బీజేపీ నాయకులు బాషా, విజయ్‌నాయక్, రమేష్, శ్రీనాథ్, ప్రసాద్, వేణు, పాండు తదితరులు ఉన్నారు.



కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ప్రగతి నిరోధకంగా విపక్షాలు

కడ్తాల్, మార్చి11(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రగతిని ఓర్వలేక విపక్షాలు కుట్ర రాజకీయాలతో ప్రభుత్వంపై కుట్రపన్నుతున్నాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రావిచెడ్‌లో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి జి.శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తూ ప్రగతిని అడ్డుకుంటున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులిస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కల్వకుర్తి నియోజకవర్గానికి మహర్దశ పట్టిందన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తీసుకుపోవాలన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో శ్రీశైలం యాదవ్, సాయిగౌడ్, మహేశ్, వంశీ,పవన్, వినోద్ ఉన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యానాయక్, ప్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్, నాయకులు భారతమ్మవిఠలయ్యగౌడ్, మహేందర్‌రెడ్డి, జనార్ధన్, షాబుద్దీన్, శ్రీశైలం, యాదగిరిరెడ్డి, రవి, అజీమ్, అంజయ్య పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ ఆదేశాలు కదిలిన మున్సిపల్ అధికారులు



ఐబీ రోడ్డులో వెలిగిన వీధీ దీపాలు

తాండూరు, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 10న ' ఆంధ్రజ్యోతి ' దినపత్రికలో 'బల్దియా.. మీ దయ' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఆదేశాల మేరకు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు కదిలారు. ఇరిగేషన్ బంగ్లా రోడ్డులోని వీధి దీపాలకు మున్సిపల్ ఎలక్ట్రిషన్ విభాగం సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి లైట్లు వెలిగించారు. తరుచు మరమ్మత్తులు కాకుండా చూడాలని కాలనీ వాసులు సిబ్బందికి సూచించారు. వృధాగా పోతున్న నీటిని అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎండకాలం సమయంల ఓ నీటిని వృధా పోనియకుండా చూడాలని ఈ విషయంలో సిరియస్ వ్యవహరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.



ప్రశంస పత్రాన్ని అందుకుంటున్న చెఫ్ దివ్యసారిక

అంతర్జాతీయ పోటీల్లో

మేడ్చల్ చెఫ్‌కు బంగారు పతకాలు

మేడ్చల్ టౌన్, మార్చి 11(ఆంధ్రజ్యోతి): మేడ్చల్‌కు చెందిన ఓ మహిళ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన క్యూలవరీ ఆర్ట్ చాలెంజ్ పోటీల్లో నాలుగు బంగారు, రెండు కాంస్య పతకాలను సాధించారు. ఈ నెల 4 నుంచి 8వ తేదీ వరకు డిల్లీలో జరిగిన 17వ ఎడిషన్ ఇండియన్ క్యూలివరీ ఆర్ట్ చాలెంజ్ పోటీల్లో పాల్గొన్న ఎంఎస్.దివ్య సారిక బేకరీ చెఫ్‌లో ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించారు. దాదాపు 800 మంది చెఫ్‌లతో పోటీపడి లైవ్ డిస్‌ప్లే, లైవ్ ప్రజెంటేషన్, లైవ్ కుకింగ్ అంశాల్లోని 18 విభాగాల్లో దివ్యసారిక ప్రతిభ చాటి ఉత్తమ చెఫ్ అవార్డును అందుకున్నారు.

జర్నలిజాన్ని పునః నిర్వచించుకోవాలి



మాట్లాడుతున్న దేవులపల్లి అమర్

శంకర్‌పల్లి, మార్చి11(ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా విస్పోటం చెందుతున్న తరుణంలో జర్నలిజాన్ని పునర్ నిర్వచించుకోవాల్సి అవసరం ఉందని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్ అన్నారు. ప్రొద్దటూరులోని ప్రగతి రిసార్ట్స్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా ద్వితీయ మహాసభలు జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. అమర్ మాట్లాడుతూ మార్పునకు అనుగుణంగా నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిజం విశిష్ట వృత్తి అన్నారు. రిపోర్టర్ల హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలన్నారు. తాను జర్నలిజం వృత్తిలోకి వచ్చి 50ఏళ్లు అయిందన్నారు. నాటితో పోలిస్తే ఇప్పటి సాంకేతిక పరిజ్ఞానంతో నిమిషాల్లోనే వార్త ప్రజల్లోకి వెళ్తోందని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, చాట్ జీపీటీ తదితర టెక్నాలజీని అందిపుచ్చుకొని నైపుణ్యాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తెచ్చిపెట్టే జిల్లాగా రంగారెడ్డి జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో టీయూడబ్ల్యూజే పోరాటం చేసిందని గుర్తుచేశారు. అప్పట్లో ప్రస్తుత మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని కొందరు తెలంగాణ ఉద్యమ వేదికలపై కన్పించొద్దని ఆదేశించారని గుర్తు చేశారు. ఉద్యమంలో పోరాటం చేస్తామని ఆయన తేల్చి చెప్పారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మీడియా సెల్ కన్వీనర్ కార్తీక్‌రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఐజేయూ కార్యదర్శి నరేందర్‌రెడ్డి, యూనియన్ కార్యవర్గ సభ్యుడు మాజిద్, నాయకులు సత్యనారాయణ, ఎన్.శేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, సలీం పాషా, యాదయ్య ఉన్నారు.

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా సలీం పాషా

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా శంకర్‌పల్లికి చెందిన సలీం పాషా ఎంపికయ్యారు. యూనియన్ ప్రధాన కార్యదర్శిగా మేకల సత్యనారాయణ ఎన్నికయ్యారు. విరహత్ అలీ వారి నియామక పత్రాలు అందజేశారు. సలీం పాషా టీయూడబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ మెంబర్‌గా ఉన్నారు. సలీం పాషా మాట్లాడుతూ.. విలేకరుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం అక్రిడిటేషన్, ఆరోగ్య భద్రత కార్డులు, ఇళ్ల స్థలాల ఇవ్వాలని డిమాండ్ చేశారు.

(5వ పేజీ తరువాయి)

అధ్యక్షా..!

ఆగిపోయాయి. జిల్లాలో పెద్ద సాగు నీటి ప్రాజెక్టులైన కోట్‌పల్లి, లక్నాపూర్, నందివాగు, సర్పన్‌పల్లి, అల్లాపూర్, కొంశెట్‌పల్లి ప్రాజెక్టులకైనా ఆధునీకరణ, మరమ్మతులు చేపట్టేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని రైతాంగం చాలా కాలంగా డిమాండ్ చేస్తోంది.


వెంకటేశ్వర కాలనీలో నిలిచిన మురుగునీరు

అనంతగిరి పర్యాటక మణిహారం

అనంతగిరి కొండలను ప్రకృతి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా ఆ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. కోట్‌పల్లి ప్రాజెక్టును మరో లక్నవరంగా తీర్చిదిద్దేందుకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. కోట్‌పల్లిలో కాయకింగ్ బోటింగ్ కొనసాగుతుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జిల్లాకు మణిహారంగా భావించే అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టు ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

గ్రామీణ విశ్వవిద్యాలయంపై చర్చ జరిగేనా..?

జిల్లాలో అన్ని రకాల ఉన్నత విద్యలు ఒకే గొడుగు కిందకు వచ్చేలా గ్రామీణ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలన్న డిమాండ్ గత రెండు దశాబ్దాలుగా ఉంది. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, తాండూరులో మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్న డిమాండ్ ఉంది. కొంపల్లిలో కొనసాగుతున్న పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలగా అప్‌గ్రేడ్ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. కేంద్రియ, నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్నా ఫలితం లేదు. మినీ స్టేడియం ఏర్పాటు కలగా మారింది. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారింది. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న తమ హామీ కార్యరూపం దాల్చేందుకు పాలకులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

హామీలు ఎప్పుడు నెరవేరేనో...?

పరిగి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి గత ఎన్నికల ముందు ఇచ్చిన పలు హామీలు కార్యరూపం దాల్చలేదు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నియోజకవర్గానికి సాగునీరు, పరిగి మీదుగా రైల్వేలైన్ నిర్మాణం, కొత్త పరిశ్రమల ఏర్పాటు, కొత్తపల్లి మర్రిచెట్టు, పాంబండ రామలింగేశ్వర దేవాలయం. దామగుండం క్షేత్రాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. పరిగిలో రైతు బజార్ నిర్మాణం పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి.

ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటులో అడ్డంకులు

అన్నీ రంగాల్లో వెనకబాటుకు గురైన కొడంగల్ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకువెళ్తుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సిమెంట్ ఫ్యాక్టరీ, కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకం, కొడంగల్ మీదుగా కృష్ణా, వికారాబాద్ రైల్వేలైన్ పనుల్లో జరుగుతున్న జాప్యం మినహా పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. యువతకు ఉపాధి దిశగా ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా పలు అడ్డంకులతో జాప్యం జరుగుతోంది. కొడంగల్, కోస్గి మున్సిపాలిటీల్లో ప్రధాన చౌరస్తాల విస్తరణతో పాటు అభివృద్ధి పనులకు చర్యలు తీసుకుంటున్నారు.

శాపంగా మారిన డంపింగ్ యార్డు

మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు జవహర్‌నగర్ డంపింగ్ యార్డు శాపంగా మారింది. కీసర మండలానికి ఆనుకొని ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి ప్రజలకు ఇబ్బందిగా మారిన డంపింగ్ యార్డును తొలగించాలనే ప్రజల ఆకాంక్ష కలగానే మిగిలిపోతోంది. కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం పర్యాటక కేంద్రంగా మారుతుందా ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ పాఠశాల శిథిలమై అస్తవ్యస్తంగా మారింది. ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ముందుకురావడం లేదు. విద్యాలయం మూతపడే ప్రమాదం ఏర్పడినప్పటికీ పాలకులు కనీసం పట్టించుకోవడం లేదు. ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు కూడా కొన్ని సంవత్సరాలుగా నిలిచిపోవడంతో ఘట్‌కేసర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రాజెక్టుల ఆధునికీకరణకు ప్రయత్నిస్తా



పూర్తిగా వెనుకబడిన తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం అసెంబ్లీలో ప్రస్తావిస్తా. పెండింగ్ ప్రాజెక్టుల ఆధునికీకరణకు ప్రయత్నిస్తా. పెద్దేముల్ మండలంలో గిరిజన ప్రాంతమైన తట్టేపల్లి గ్రామ పంచాయతీ యూనిట్‌గా ప్రత్యేక మండల కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతా. కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.120 కోట్లు, యాలాల మండలం జుంటుపల్లి ప్రాజెక్టుకు రూ. 9 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతా. తాండూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.70 కోట్లతో డీపీఆర్ సిద్ధమైంది. నిధులు మంజూరు చేయాలని కోరుతా.

- మనోహర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కులకచర్ల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిరుమలాపూర్ గేటుసమీపంలో మంగళవారం సాయంత్రం రెండు బైక్‌లు ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రగాయాలపాలై మృతిచెందాడు. కులకచర్ల నుంచి కుసుమ సముద్రం గ్రామానికి చెందిన చెన్నయ్య(18), రమేశ్ ఎరువు బస్తాతో బైక్‌పై వెళ్తున్నారు. తిరుమలాపూర్ గేటు సమీపంలో అదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు కృష్ణయ్య ఎదురుగా బైక్‌పై వస్తూ ఢీకొట్టాడు. దీంతో చెన్నయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108వాహనంలో పరిగి నుంచి వికారాబాద్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


బెండె యాదయ్య(ఫైల్)

పూడూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కంకల్ గ్రామానికి చెందిన బెండె యాదయ్య(45) పంచాయతీ కార్మికుడిగా పనిచేసి అనారోగ్యం కారణంగా పని మానేశాడు. అయితే యాదయ్యకు క్యాన్సర్ సోకిందని తెలుసుకుని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో యాదయ్య ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యాదయ్య మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడిందని స్థానికులు తెలిపారు. మృతుడికి ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. అదేవిధంగా బీజేపీ నాయకులు కంకల్ రవీందర్ బాధిత కుటుంబానికి బియ్యం, సరుకులతోపాటు కొంత ఆర్థిక సాయాన్ని అందజేశారు.

అక్రమంగా కలప తరలిస్తున్న లారీ పట్టివేత



పట్టుబడిన లారీని చూపిస్తున్న ఫారెస్టు సెక్షన్ అధికారి మైనొద్దీన్

దోమ, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుండాల గ్రామంలో అక్రమంగా తరలిస్తున్న కలప లారీని కులకచర్ల ఫారెస్టు సెక్షన్ అధికారి మైనొద్దీన్ పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా కలపను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టుబడిన కలప లారీని ఫారెస్టు కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కులకచర్ల, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన మొహ్మద్ అమీనాబేగం కూలీపని చేస్తూ హైదరాబాద్‌లో ఉంటోంది. ఆమె కూతురు అసీం, అక్క సలీమాబేగం మండల కేంద్రంలోని ఇంట్లో ఉంటున్నారు. అయితే వారు ఆదివారం హైదరాబాద్‌కు వెళ్లి తిరిగి సోమవారం ఇంటికి చేరుకునేసరికి తాళం విరగొట్టి ఉంది. ఇంట్లో పరిశీలించగా 15గ్రాముల బంగారం, వెండి వస్తువులు లేవు. దీంతో కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ అన్వేష్‌రెడ్డి తెలిపారు.

పల్లెల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు

● ఎంపీడీవో విజయ్‌కుమార్

ఫేస్ టు ఫేస్



బషీరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు బషీరాబాద్ ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. ఆయన మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ బషీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చేపడుతున్న చర్యలను వివరించారు.

ఆంధ్రజ్యోతి: గ్రామాల్లో పారిశుధ్య మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఎంపీడీవో: గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నాం. గ్రామాలను సందర్శిస్తూ కార్యదర్శులు, సిబ్బందికి తగు సూచనలు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఉపాధి కూలీల సంఖ్య పెరిగిందా?

ఎంపీడీవో: ప్రతీ పంచాయతీలో కనీసం 80మంది కూలీలు పనులకు హాజరయ్యేలా లక్ష్యం నిర్దేశించాం. రోజురోజుకు కూలీల సంఖ్య పెరుగుతోంది.

ఆంధ్రజ్యోతి: సీసీరోడ్ల పనులు ఎంత వరకు వచ్చాయి?

ఎంపీడీవో: గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరయ్యాయి. పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ నెలాఖరులోగా పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నాం.

ఆంధ్రజ్యోతి: కార్యదర్శులు విధులకు రావడంలేదనే విమర్శలపై మీరేమంటారు?

ఎంపీడీవో: నా దృష్టికి రాలేదు. గ్రామ కార్యదర్శులు సక్రమంగా విధులకు హాజరుకావాల్సిందే. గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తాను. ఎక్కడైనా హాజరుకాలేదని తెలిస్తే శాఖా పరమైన చర్యలు తప్పవు.

చెరువుల పునరుద్ధరణకు చర్యలు


కొత్తకుంట చెరువు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కిందట నిర్మించిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగి శివారులోని రూ.29.20లక్షలతో కొత్తకుంట పునరుద్ధరణకు, నాలుగులైన్ల రోడ్ల నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రోడ్ల వెడల్పునకు రూ.340కోట్ల నిధుల మంజూరైనట్లు తెలిపారు. రూ.120 కోట్లతో పరిగి-షాద్‌నగర్, రూ.120కోట్లతో పరిగి-వికారాబాద్, రూ.100కోట్ల గడిసింగాపూర్ నుంచి రంగారెడ్డిపల్లి వరకు రోడ్డు వెడల్పు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ బడ్జెట్‌లోనే పరిగి, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుకు నిధులు మంజూరవుతాయని తెలిపారు. ఆర్ఆర్ఆర్ పరిగి నియోజకవర్గం మీదుగా వెళుతుందన్నారు. హెచ్ఎండీఏ పూడూరు మండలం మన్నెగూడ వరకు పొడిగించామని తెలిపారు. పరిగి-మీదుగా కృష్ణరైల్వేలైను కోసం రూ.8కోట్లతో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్‌కుమార్, డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ అధికారులు రంగారెడ్డి, రేణుకాదేవి పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీ సభ్యులే బ్రాండ్ అంబాసిడర్లు

ఇందిరమ్మ కమిటి సభ్యులే ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్లని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పరిగిలోని మినీస్టేడియంలో మంగళవారం నియోజకవర్గస్థాయిలో ఇందిరమ్మ కమిటిల సభ్యులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడమే ఇందిరమ్మ కమిటీల ప్రధాన ఉద్దేశమన్నారు. వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ సుధీర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నస్కల్-వికారాబాద్, పరిగి-షాద్‌నగర్, గడిసింగాపూర్-రంగారెడ్డిపల్లి రోడ్ల వెడల్పునకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాబ్‌మేళాలో పాల్గొని నిరుద్యోగులను ఎంపిక చేశారు.

లక్ష్యాన్ని మించి రుణాలు!

(5వ పేజీ తరువాయి)

యూనిట్ల లక్ష్యాన్ని కూడా చేరుకునేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

18 కుట్టు కేంద్రాల ఏర్పాటు

మైక్రో ఎంటర్ ప్రైజెస్, కుట్టు కేంద్రాలు, పాడిగేదెల యూనిట్లు, కోళ్ల పెంపకం యూనిట్లు, మదర్ కోళ్ల యూనిట్ల పంపిణీ, మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్ల మంజూరు, మిల్క్ పార్లర్ యూనిట్లు, మీ సేవ కేంద్రాల ఏర్పాటు, ఈవెంట్ల మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటు, మహిళా శక్తి క్యాంటీన్‌లు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్, 12 రకాల ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల మంజూరు తదితర పథకాలపై మహిళా సంఘాలకు శిక్షణ ఇప్పించింది. డీఆర్డీఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు యూనిట్లు మంజూరు చేసి, బ్యాంక్ లింకేజీ రుణాలు ఇప్పిస్తున్నారు. అలాగే మహిళలు కిరాణం, సబ్బులు, విస్తారాకుల తయారీ, నూనెల తయారీ, కారంపొడి తయారీ వంటి స్వయం ఉపాధి యూనిట్లను సైతం మంజూరు చేస్తూ ఉపాధి కల్పిస్తున్నది. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు కుట్టు పనులు మహిళా సంఘాలకు అప్పగించింది. ఇందు కోసం జిల్లాలో 18 కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే జిల్లాలో మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్‌లెట్ యూనిట్లు, మహిళా శక్తి క్యాంటీన్లు కూడా ఏర్పాటు చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

పరిగి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పరిగిలోని జడ్పీహెచ్ఎస్ నెం.01లో మంగళవారం మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఈవో గోపాల్ మాట్లాడుతూ.. మహిళలు లేనిది మానవ జీవితమే లేదన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్నారని చెప్పారు.

కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

తాండూరు, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): వాల్మీకినగర్‌కు చెందిన కానిస్టేబుల్ కావలి రవీందర్ ఆరునెలల కిందట గుండెపోటుతో మృతిచెందాడు. రవీందర్ కుటుంబానికి ఆదుకుంటామని అప్పట్లో పోలీసులు హామీ ఇచ్చారు. హామీ మేరకు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐ నగేష్, పోలీస్ సిబ్బంది రవీందర్ ఇంటికి వెళ్లి రూ.లక్షా 10వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

తాండూరు రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంరెడ్డి, శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని ఖాంజాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.8లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు అనంతయ్య, నర్సిరెడ్డి, హన్మంతు, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై దృష్టి సారించాలి

బషీరాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): నర్సరీలో మొక్కల సంరక్షణకు ప్రత్యేక దృష్టి సారించాలని బషీరాబాద్ తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి వై.వెంకటేష్ గ్రామ కార్యదర్శికి సూచించారు. మండలంలోని మంతన్‌గౌడ్‌తండాను మంగళవారం ఆయన సందర్శించారు. వేసవి దృష్ట్యా నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు.

వైభవంగా లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం



కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులు

మోమిన్‌పేట్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్చాల్‌లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని పల్లకిలో ఊరేగించి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు సమర్పించి వేద పండితులతో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. వెల్చాల్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఊరడమ్మకు ఎమ్మెల్యే పూజలు

నవాబుపేట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చించల్‌పేట్ గ్రామంలో ఊరడమ్మ వార్షికోత్సవంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మంగళవారం పాల్గొన్నారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట పీఎస్‌ను సందర్శించిన సీఐ

నవాబుపేట, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మోమిన్‌పేట్ సర్కిల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ జి.వెంకట్ మంగళవారం నవాబుపేట పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. సమస్యలు ఏవైనా ఉంటే ప్రజలు నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ అరుణ్‌కుమార్‌గౌడ్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'అంబేడ్కర్ అందరివాడు'

వికారాబాద్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరి వాడని ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహరాజ్ అన్నారు. మండలంలోని గొట్టిముక్కల గ్రామంలో సోమవారం రాత్రి అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఆర్.అనంతయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విశారదన్ మహరాజ్, ప్రకృతి కవి గాయకుడు జయరాజ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సదానందారెడ్డి, వడ్లనందు, ఆనంద్, మహిపాల్, నవీన్ పాల్గొన్నారు.

ఖో-ఖోకు ఆదరణ కల్పించాలి


ఖో-ఖో క్రీడాకారిణీలతో వీబీఐటీ కళాశాల చైర్మన్

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి) ఖో-ఖో క్రీడకు ఆదరణ కల్పించాలని విజ్ఞాన భారతీ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎన్.గౌతంరావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, అవుశాపూర్‌లోని విజ్ఞాన భారతీ ఇంజనీరింగ్ కళాశాల క్రీడాకారినులు ఏవీఎన్ కళాశాలలో జరిగిన ఖో-ఖో టోర్నమెంట్‌లో సత్తాచాటి ట్రోఫీని సొంతం చేసుకున్నారు. దీంతో మంగళవారం కళాశాలలో క్రీడాకారినులను అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో 12 జట్లు తలపడగా ఫైనల్ మ్యాచ్ సీఎంఆర్ కళాశాల జట్టుపై వీబీఐటీ జట్టు విజయం సాధించి ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, పీడీ ఎం.శ్రీనివాస్‌రెడ్డి, హెచ్‌వోడీలు రామకృష్ణ, నీలిమ, పూర్ణలక్ష్మి పాల్గొన్నారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్టు

మూడుచింతలపల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీనగర్‌లోని శివాలయంలో స్వామి వారి ఆభరణాలను దొంగతనం చేసిన దొంగలను వెంటనే పట్టుకోవాలని, లేదంటే పెద్దఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించడంతో మంగళవారం శామీర్‌పేట్ పోలీసులు బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో శ్రీనివాస్, కృష్ణ, ఉదయ్‌శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు

మేడ్చల్ టౌన్: వేసవిలో మేడ్చల్ పట్టణంలో వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మేడ్చల్ విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు అన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించి విద్యుత్ లైన్‌లను పరిశీలించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే వెంటనే 9490153566 నంబర్‌కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తాండూరు: తాండూరు డివిజన్ పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ భానుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 33కేవీ బషీరాబాద్, పెద్దేముల్, బొంరాస్‌పేట్, యాలాల, కరన్‌కోట్, గౌతాపూర్ ఫీడర్లపై మరమ్మతులు ఉన్నందున విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

తాండూరు రూరల్: మండల పరిధిలోని చెంగోల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు వేణుగౌడ్, దేవాదాయ శాఖ ఈవో శేఖర్‌గౌడ్ తల్లి వారం రోజుల కిందట అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటేశం, సీనియర్ నాయకులు ఉమాశంకర్, నర్సిరెడ్డి తదితరులున్నారు.

మైనార్టీ నాయకులతో మాజీ ఎమ్మెల్యే భేటీ

తాండూరు: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు పెద్దఎత్తున నిర్వహించేందుకు మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మంగళవారం తన నివాసంలో పార్టీ మైనార్టీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అందరికీ సమాచారమివ్వాలని ఆయన సూచించారు.

సీసీ కెమెరాలకు రూ.50వేల విరాళం

బషీరాబాద్: మండలంలోని మైల్వార్‌కు చెందిన సంగోట్టి సతీష్ (క్రిష్ణావేణి కన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్) స్థానికంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.50వేల విరాళం ప్రకటించారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.శంకర్ సమక్షంలో టెక్నీషియన్ అఫ్రోజ్‌కు నగదును స్వయంగా ఆయన అందజేశారు. మైల్వార్‌లోని ప్రధాన కూడలిలో ఆరు సీసీ కెమెరాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.నరేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అన్నదానం

మేడ్చల్ ప్రతినిధి: శామీర్‌పేట్ మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం నిర్వాహకులు భక్తుల సహకారంతో అన్నదానం చేపట్టారు. ఆ ఆలయంలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

దరఖాస్తుల పరిశీలన


మాట్లాడుతున్న సీడీపీవో ప్రవీణ

కోట్‌పల్లి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు లోన్ కోసం దరఖాస్తు చేసుకున్నవారి సర్టిఫికెట్లను పరిశీలించినట్లు సీడీపీవో ప్రవీణ తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం దరఖాస్తు దారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి జిల్లా మహిళ శిశు అభివృద్ధి కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారిని గుర్తించి పూర్తి సబ్సిడీతో ఈలోన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డానియల్, అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

బొంరాస్‌పేట్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయనున్నట్లు కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం మెట్లకుంట, కొత్తూర్, మహంతీపూర్, జానకంపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో కనీస సదుపాయాలు పాఠశాల భవనాలు, రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి నివేదిక తయారు చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా సీఎం రేవంత్‌రెడ్డి నియోజకవర్గం కావడంతో వెంటనే మౌలిక సదుపాయాల కోసం నిధుల మంజూరుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అధికారికంగా అనుమతులు రాగానే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ నాయకులు నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

తాండూరు రూరల్, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం ఖాంజాపూర్ కాగ్నా నది నుంచి కొంతమంది అభివృద్ధి పనుల పేరిట నకిలీ ఇసుక పర్మిట్లు పొందిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని తాండూరు తహసీల్దార్ తారాసింగ్ తెలిపారు. తాండూరు తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఖాంజాపూర్ కాగ్నా నది నుంచి ఇసుక పర్మిట్లు పొంది అక్రమాలకు పాల్పడుతున్నారని వివిధ పత్రికల్లో వచ్చిన కథనాలకు ఆయన స్పందించారు. ట్రాక్టర్ యజమానులు కాగ్నా నది నుంచి ఎన్ని ట్రిప్పుల ఇసుకను పర్మిట్ పొందిన చోట వేశారా, ఇతర చోట డంప్ చేశారా? అనే విషయాలపై ఆయా మండల తహసీల్దార్ల ద్వారా సమగ్ర వివరాలు సేకరించి వారిపై తాండూరు పట్టణ సీఐ ఫిర్యాదు చేయనున్నట్లు తహసీల్దార్ తారాసింగ్ తెలిపారు.

పరిగిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

పరిగి, మార్చి 11 (ఆంధ్రజ్యోతి): పరిగిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. స్థానిక ఏబీఎస్ ప్లాజాలో మంగళవారం రెవెన్యూ డివిజన్, కొత్త మండలాలు, పంచాయతీల ఏర్పాటుపై రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిగిలో పోలీస్ సబ్ డివిజన్ ఉందని, రెవెన్యూ డివిజన్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే పరిగిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం పరిగి నియోజకవర్గంలో కొత్తగా కంకల్, మరికల్, దిర్సంపల్లి, వేన్నాచేడ్‌లను మండలాలుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు గోపాల్‌రెడ్డి, భానుప్రకాష్, పి.నర్సింహులు, ఎం.వెంకట్‌రాములు, ఎం.రవీందర్, నారాయణ, రాములు పాల్గొన్నారు.